# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :గురువారం 27 మార్చి 2025    DIGITAL EDITION


# రైతు భరోసా నిధులు జమ...



ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా నిధులను ప్రభుత్వం అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. విడతల వారీగా అందరికీ భరోసా నిధులను అందిస్తామని తాజాగా ప్రభుత్వం స్పష్టం చేసింది.గత ప్రభుత్వంలో అమలైన రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ సర్కారు రైతుభరోసా గా మార్పు చేసారు. గతం ఇచ్చిన మొత్తం కంటే ఎకరానికి అదనంగా రూ.1000లను పెంచి అమలు చేస్తున్నారు. ఇప్పటి వరకు మూడు ఎకరాల రైతులకు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం ఈ రోజు మరో విడత నిధులను జమ చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండు విడతలుగా ఒక ఏడాదిలో ఎకరాకు రూ.12,000 జమచేస్తున్నారు. రైతు భరోసా అర్హతల పైన సుదీర్ఘ కసరత్తు తరువాత ప్రభుత్వం అమలు నిర్ణయం తీసుకుంది. జనవరి 26 నుంచి అమలు ప్రారంభించింది. ఇప్పటి వరకు 3 ఎకరాల్లోపు భూమి ఉన్నటువంటి అన్నదాతల అకౌంట్లలో డబ్బులను జమచేసారు. తాజాగా 3 ఎకరాల నుంచి 4 ఎకరాల మధ్య భూమి ఉన్న రైతుల అకౌంట్లలో జమ చేసింది. ఇందుకు సంబంధించి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ పథకం అమలు కోసం మొత్తంగా 54.74 లక్షల మంది రైతులకు రూ.4666 కోట్లకు పైగా నిధులను మంజూరు చేసింది.

## రేషన్ కార్డుదారులకు అదిరిపోయే శుభవార్త

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రేషన్ కార్డుదారులకు అదిరిపోయే శుభవార్త చెప్పారు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ఇకపైన పూర్తి స్థాయిలో అందిస్తామని ఆయన అసెంబ్లీ వేదికగా ప్రకటించారు.చౌక ధరల దుకాణాల్లో ఇకనుంచి రేషన్ బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని వివరించారు. లబ్ధిదారులు ఇకపైన రేషన్ షాపుల్లో... నిత్యవసర సరుకులు తీసుకువెళ్లాలని... కోరారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తెలంగాణ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం కూడా పంపిణీ చేయబోతున్నట్లు వెల్లడించారు.



## కేటీఆర్ వ్యాఖ్యలపై భట్టి ఫైర్..

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో దుమారం రేపాయి. కాంగ్రెస్ పాలనలో పనులు కావాలంటే 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ కేటీఆర్ చేసిన కామెంట్స్ అసెంబ్లీలో హాట్ టాపిక్ గా మారాయి.దీంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటుగా కాంగ్రెస్ సభ్యులు ఆయనపై మండిపడ్డారు. వెంటనే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.



## ఉప ఎన్నికలు రావు..

## ఎమ్మెల్యేలు టెన్షన్ పడొద్దు:



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల అంశం రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతున్న నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో ఎలాంటి ఉప ఎన్నికలు రాబోవని స్పష్టం చేస్తూ, ఎమ్మెల్యేలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.అసెంబ్లీలో ప్రసంగించిన సీఎం రేవంత్, బీఆర్ఎస్ నేతలు పార్టీ ఫిరాయింపులపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ప్రతిరోజూ ఉప ఎన్నికల గురించి ప్రజల్లో భయాందోళన సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. “2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో ఏ సంప్రదాయం అమలులో ఉందో, అదే విధానాన్ని మేము కొనసాగిస్తున్నాం. గతంలో బీఆర్ఎస్ నేతలు పార్టీ మారిన ఎమ్మెల్యేలకు మంత్రిపదవులు ఇచ్చారు. కానీ మేము ఎవరికి కూడా పదవులు ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ చేసిన తప్పులను మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని” ఆయన మండిపడ్డారు.


## తులం బంగారం ఏది?

ప్రజా గొంతుక డెస్క్ శాసనమండలిఆవరణలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం ఇచ్చే హామీని అమలు చేయాలని వినూత్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన చేశారు.తక్షణమే తులం బంగారం ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బంగారు కడ్డీలను పోలిన వాటిని ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇప్పటివరకు పెళ్లయిన వారికి కూడా తులం బంగారం ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు.తులం బంగారం కోసంఆడపిల్లల తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారని తెలిపారు.




## నేటి నుంచి భానుడి భగభగ..

ప్రజా గొంతుక డెస్క్ ,తెలుగు రాష్ట్రాల్లో మార్చి 21 నుంచి 24 మధ్య వర్షాలు జోరుగా కురిసాయి. ప్రజలు హాయి హాయిగా చల్ల చల్లని గాలి, వర్షాల మధ్య ఎంజాయ్ చేశారు. కానీ ఇకపై అలా జరగదు.ఎండలు మళ్లీ మొదలయ్యాయి. ఉదయం కాగానే భగభగ మండిపోతున్నాయి. బయటకు వెళ్లాలంటే ప్రజలు అల్లాడిపోతున్నారు.ఇక నేటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాలలో వడగాలలు మొదలు కానున్నాయి. ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్న ప్రజలు.. ఇప్పుడు మరింత జాగ్రత్త పడాల్సి ఉంది. తాజాగా వాతావరణ శాఖ కీలక ప్రకటన రిలీజ్ చేసింది. ఇవాల్టి నుంచి భానుడు తన ప్రతాపం చూపిస్తాడని పేర్కొంది.హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రజలను అలర్ట్ చేసింది. దక్షిణ ఛత్తీస్గఢ్ నుంచి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సముద్రమట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. అందువల్ల 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చింది. దీని కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వడగాలులు తీవ్రంగా వీసే అవకాశం ఉందని పేర్కొంది.



# సాంబశివుడు ప్రజల హృదయాలలో పదిలం



వలిగొండ మార్చ్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి సాంబశివుడి 14వ వర్ధంతి కార్యక్రమం వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెం గ్రామంలో బుధవారం.ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల. శేఖర్ రెడ్డి.మాట్లాడుతూ సాంబశివుడు మరణించలేదని ప్రజల హృదయాలలో పదిలంగా ఉన్నాడని అన్నారు సాంబశివుడి అమరత్వం చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి. దూదిమెట్ల బాలరాజ్ రాజా వర్ధన్ రెడ్డి మొగుళ్ళ శ్రీనివాస్ తుమ్మల వెంకటరెడ్డి కొమురెల్లి సంజీవరెడ్డి కోనపురి కవిత సాంబశివుడి కూతురు స్వర్ణలత నారి నరసింహ నారి వరమ్మ సురకంటి వెంకట్ రెడ్డి. టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగీశెట్టి క్రిస్టఫర్.నారి మల్లేశం గూడూరు శేఖర్ రెడ్డి సంధ్య కోనపురి చిన్న శ్రీశైలం. ఆకుల వెంకన్న కేసిరెడ్డి జనార్దన్ రెడ్డి. సూర్యనారాయణ దేగల పాండు మాద శంకర్ టి..యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య నరేష్ రెడ్డి సలీం అప్రోచ్ తదితరులు పాల్గొన్నారు

# పరీక్షల విధుల్లో ఉదాసీనంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు విజయలక్ష్మి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ

జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణిత పరీక్ష – డిఇఓ రమేష్ కుమార్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- నాగర్ కర్నూల్ జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం గణితం పరీక్ష నిర్వహించగా ప్రశాంతంగా ముగిసిందని, ఇక, జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇందులో, మొత్తం 10,560 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 10,535 మంది విద్యార్థులు హాజరయ్యారు. 25 మంది విద్యార్థులు నేటి గణిత పరీక్షలకు గైర్హాజరైనట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. పరీక్షను ప్రతీ రోజు నిర్వహించే విధంగానే ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం నిర్వహించారు. 12.30 గంటల వరకు నిర్వహించగా మొత్తం 99.76 శాతం మంది పరీక్షలకు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాలను డీఈవో, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు తోపాటు 4 ఫ్లయింగ్ స్క్వాడ్లు జిల్లాలో మొత్తం 33 పరీక్షా కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.అంతకుముందు ఉదయం పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని, ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు, పదవ తరగతి పరీక్షల జిల్లా పరిశీలకురాలు విజయలక్ష్మి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు.జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు , డిపార్ట్మెంట్ అధికారులకు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె దిశానిర్దేశం చేశారు.పరీక్షల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. మిగిలిన 3 పేపర్ల పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని సూచనలు జారీ చేశారు.



# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న సీఐ

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 26( ప్రజా గొంతుక): గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం గద్వాల సీఐ టంగుటూరి శ్రీను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం, చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. అనంతరం విష్ణు ఆలయాన్ని సిఐ సందర్శించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, పూజయ్య తదితరులు ఉన్నారు.

# వృత్తిని నమ్ముకోవాలి.



గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి26( ప్రజా గొంతుక):గద్వాల జిల్లా కేంద్రంలో గంజిపేటకు చెందిన చిన్న గోపాల్ తండ్రి సోములు నా వృత్తినిరంతరంగా30సం..కొనసాగుతూనే ఉంది. మా వృతి ముత్తాతల నుండి మా నాన్న నుండి నా..వరకు అనవాదిగా ఈ వృతి చేస్తూనే.. ఉన్నాను ఎందుకంటే వృత్తి ని నమ్ముకోవాలి వృతిని నమ్ముకొని పని చేస్తే కాస్త డబ్బులు వస్తాయి అన్నారు. సమాజంలో వృత్తి అనేది చాలా గొప్పది, కళాత్మకమైనది ప్రతిరోజు నా దగ్గరకు వచ్చిన కస్టమర్లతో మమేకంఅవుతూ..ఆనందంతో,అనుభూతితో,స్నేహసంబంధాలతో,సంతోషంతోఉందిఅన్నారు .ఇందులో భాగంగా ప్రతి ఒకరు సమాజంలో వృత్తిని చిన్నచూపు చూడవద్దు ప్రతి ఒక్కరు వృత్తి అనేది జీవనాధారాన్ని చూపిస్తుంది అన్నారు. వృత్తి పని చేసే వారికి ప్రభుత్వం సహాయం చేసి అన్ని రకాల ఆదుకోవాలి అన్నారు.మా వృత్తి కి చేసే సమాగ్రి ప్రభుత్వం ఉచితంగా ఇస్తేబాగుండేది అన్నారు. కుల వృత్తులకు బ్యాంక్ ద్వారా లోన్లు ఇస్తే బాగుండేది అన్నారు. మృతి అనేది పెద్దల నుండి సంక్రమించే మృతి దారులు ఎవ్వరు అంతరించిపోకుండా చూసుకోవలసిన బాధ్యత మనపైనే ఉంది అని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల బాబు



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు సారధ్యంలో తిమ్మా%శీ%పేట్ గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందితిమ్మంపేటగ్రామానికి చెందిన తోటకూరి రామచరణ్ 60000? సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య మండల్ పార్టీ నాయకులు కూరతోట సురేష్ పోశాల అనిల్ తదితరులు పాల్గొన్నారు



# యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 391వ రోజు అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో శివనగర్, వరంగల్ జిల్లా కు చెందిన వడ్నాల శృతి – సంతోష్ దంపతుల కుమారుడు " వడ్నాల ధ్రువన్ "పుట్టిన రోజు సందర్భంగా " వడ్నాల శృతి – సంతోష్ దంపతుల సహకారంతో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 391వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్నాల శృతి – సంతోష్, వంగర ప్రియాంక – రాజు, వర్షిత్, అక్షర, ప్రసాద్, నాగరాణి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 26:మెదక్ జిల్లా.శివంపేట మండలం, చెంది గ్రామంలో ఇటీవల భానూరి చంద్ర గౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వరరావు,గ్రామ అధ్యక్షుడు ముత్యం రెడ్డి ఏనుగు కృష్ణారెడ్డి,ప్రవీణ్ గౌడ్ ,మోహన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,పోచయ్య, బిక్షపతి, భానురి కుమార్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీరని పేదవాడి స్వంత ఇంటి కల నేడు ఇందిరమ్మ రాజ్యంలోనైనా నెరవేరేనా..

మేకల రాజ ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు.




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర నుండి ఆత్కూరు వెళ్లే మార్గంలో 163 సర్వే నెంబరు లో 2007,2009,2014 లో ఇచ్చినటువంటి, ఎస్సీ ఎస్టీ బీసీ అన్ని కులాలకు అతీతంగా మేకల వెంకటేశ్వర్లు కృషి వలన అర్హులైన లబ్ధిదారులందరికీ అప్పటి ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా భూమి పూజ చేసి 700 మందిని ఎంపిక చేయగా దానిలో 206 మందికి లాటరీ పద్ధతిలో స్థలం పట్టాలు ఇచ్చారు.ఇప్పటికైనా ఇచ్చిన స్థలంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మిగిలిన 354 స్థలాలకు అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి స్థలం పట్టా అందజేయాలని మేకల రాజా అధికారులకు తెలియజేయడం జరిగిది.

# పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలు.

హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 26 :మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని అల్లిపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,ప్రముఖ సవరత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్,బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ ,నవపేట్ అశోక్,చంది వెంకటేష్ ,చెన్నపూర్ రాజిరెడ్డి, రాజేందర్ నాయక్ ,జరుపుల పాండ్య నాయక్ అల్లిపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, ఆంజనేయులు, గౌడ్,వెంకటేష్,నరేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అల్లిపూర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# దొంతి గ్రామంలో నవీన్ గుప్త ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 26 :మెదక్ జిల్లా.శివంపేట మండలం, దొంతి గ్రామంలోని చిన్నగారి నరేష్ అమ్మ చనిపోవడంతో స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దొంతి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.

# ప్రభుత్వ వైఫల్యంతోనే ఎండుతున్న పంటలు..



గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 26( :ప్రభుత్వ వైఫల్యంతోనే గ్రామాల్లో పంటలు ఎండిపోయాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండలం కొండాపురం,వెంకటాపురం,ఉమీత్యాల గ్రామాలకు ర్యాలెంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరు రాక ఎండిన వరి పొలాలను గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతునాయుడుఆధ్వర్యంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి,రైతులతో మాట్లాడి,జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ మ యస్. ఈ రహిముద్దీన్ గతో చారవాణి ద్వారా మాట్లాడారు.అనంతరం, జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలో నీరు సరఫరాలో ప్రభుత్వం రైతాంగానికి ఇబ్బందులు కల్గించడం వల్ల ఎక్కువపంటలుఎండిపోతున్నాయన్నారు.ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు సీఎంకు మాజీ సీఎంపై దుమ్మెత్తి పోయడం తప్పా మరొకటి లేదన్నారు.ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మోనేష్,అంగడి బస్వరాజు,పటేల్ జనార్దన్ రెడ్డి,డి.శేఖర్ నాయుడు,ఎస్.రాము నాయుడు,శ్రీరాములు,బిచుపల్లి,కురువపల్లయ్య,బాసు గోపాల్,వెంకటేష్నాయుడు,రాయపురం వీరెష్,కృష్ణ రెడ్డి,నక్క రవి,కిషోర్,నరసింహులు,మద్దిలేటి,వీరెష్ గౌడు మునిమౌర్య, తిరుమల్లేష్,ప్రహ్లాద్,చిన్న,సామెల్,ఆంజనేయులు,చిన్నహనుమంతు,కృష్ణ,అనిల్,నాయుడు,నల్ల గట్టు రాముడు,కామేష్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 6 అంతస్తుల భవనం కుప్పకూలడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం.పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి  కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం చర్ల మండల కేంద్రంలో అత్యవసర గొంది లీలా ప్రసాదు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్  రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా ఐదవ షెడ్యూల్ ప్రాంతం అయినప్పటికీ భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్న ఐటీడీఏ పీవో ఆర్డీవో పంచాయతీ సెక్రెటరీ ఈ యొక్క అధికారులకు అక్రమ బిల్డింగులపై ఎన్నిసార్లు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ షెడ్యూల్ చట్టాన్ని పరిగణలోనికి తీసుకోకుండా చట్ట ఉల్లంఘనకు పాల్పడిన అధికారులే బాధ్యత వహించాలని గట్టిగా డిమాండ్ చేశారు.భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా అక్రమ బిల్డింగ్ లు వెలుస్తున్నాయని ఈయొక్క అక్రమ బిల్డింగులు ఏ పర్మిషన్ మీద కడుతున్నారో సంబంధిత అధికారులకే తెలియాలని సూటిగా ప్రశ్నించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇర్ప ప్రకాష్.పూనమ్ వరప్రసాద్.శరం రవీంద్ర.శరం సుధాకర్.కంటే ప్రసాద్.కొమరం శ్రీను.పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలోని సమస్యల పై మార్చి 28న మహా ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారానికై మార్చ్ 28 న జరిగే మహా ధర్నా .భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ పిలుపు మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో స్థానిక సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమం ద్వారా చౌటుప్పల్ మున్సిపల్ లో ఉన్న 20 వార్డుల్లో ఉన్న సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారానికి మార్చి 28 శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని చౌటుప్పల మున్సిపాలిటీ సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నారు.ఈ సమావేశంలో గోపగోని లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీగా ఏర్పడి ఏండ్లు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు మున్సిపాలిటీ పాలకవర్గం పూర్తయి నెలలు గడుస్తున్నా ఎలక్షన్లు పెట్టక ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో మంచినీటి సమస్యతోటి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పెద్ద చెరువును నీటితో నింపాలని. గాంధీ పార్కుని.నాగులకుంట ను సుందరీకరణ చేయాలని. మున్సిపాలిటీలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు. పెన్షన్లు.ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని.మున్సిపాలిటీలో హౌస్ టాక్స్ ని తగ్గించాలని. వంద పడకల ఆసుపత్రిని త్వరగా పూర్తిచేసి సేవలు అందించాలని. కొండూరు రోడ్డును. వలిగొండ రోడ్డును డబల్ రోడ్డు గా త్వరగా చేయాలని. మున్సిపాలిటీలోని దివిస్ వాటర్ ప్లాంట్లను పున ప్రారంభించాలని. డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి మున్సిపాలిటీ కార్యదర్శి వర్గ సభ్యులు దండ అరుణ్ కుమార్.అవ్వారీ రామేశ్వరి. బత్తుల దాసు.ఉష్కాగుల శ్రీను.నాయకులు బాతరాజు దశరథ. సప్పిడి శ్రీనివాసరెడ్డి. భావన్లపల్లి స్వామి. బొడ్డు అంజిరెడ్డి.తదితరులు పాల్గొనడం జరిగింది.

## కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమం




ప్రజా గొంతుక/ కేసముద్రం/ మార్చి/ 26జిల్లా క్యాబినెట్ కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహకారంతో.కేసముద్రం స్టేషన్ లోని చిరు వ్యాపారులకు వేసవిలో ఎండ తగలకుండా ఉండటం కొరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దవి గొడుగుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది అలాగే తాళ్లపూస పెల్లి హై స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు క్రికెట్ కిట్టు క్యారం బోర్డు వాలీబాల్ చెస్ షటిల్ బ్యాడ్మింటన్ తో పాటు పరీక్ష ఫ్యాడ్లు స్కిప్పింగ్ తాళ్లు డిక్షనరీలను క్లబ్ ప్రెసిడెంట్ మామిడి అశోక్ గారి అధ్యక్షతన అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర రావు పాస్ట్ ప్రెసిడెంట్ పాస్ట్ జెర్సీ చిర్రయకాంతం గౌడ్ యర్రం శ్రీరాముల సభ్యులు మారం సమ్మిరెడ్డి చింత కర్ణాకర్ మడిపెద్ది వెంకటేష్ ఉపాధ్యాయులు ఇన్చార్జి హెచ్ఎం నరేష్ సార్ గోపి సార్ వీరస్వామి సార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారులి







## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్ ,మార్చ్ 26 (ప్రతినిధిపోలే మల్లయ్య మర్రిగూడ): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల భాగంగా మర్రిగూడ మండలానికి మంజూరైన 47 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను బుధవారం మర్రిగూడ తహసిల్దార్ బి .శ్రీనివాసులు లబ్ధిదారులకు చెక్కులను,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెనమనేని రవీందర్రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్, రావుల రాములు , మాధవన్ మహేష్ గౌడ్, బి .వెంకటేష్ మాజీఎంపీటీసీ శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య ,బుచ్చు నాయక్, మేతరిశంకర్ , గ్యార వెంకటేష్,అయితే గోని ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు



కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :- అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ విమర్శించారు. బుధవారం చంపాపేట్ లోని అయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్?లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని హాట్ కామెంట్స్ చేశారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు.పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని.. బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు.గతంలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడేందుకు బీఆర్ఎస్ అవకాశమే ఇవ్వలేదని.. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్?పై ఎదురు దాడి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్లలో ఇష్టానుసారంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి.. రాష్ట్రంలో ప్రతిపక్షమే లేకుండా చేశాడు.. అలాంటిది పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీతులు చెబుతున్నారని అయన దుయ్యబట్టారు. పార్టీ ఫిరాయింపుల గురించి బీఆర్ఎస్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ మండిపడ్డారు. 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నట్లు నిరూపించాలని, నిరూపించలేకపోతే సభకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేటీఆర్ మీలాగా బరితెగించి రాజకీయాలు చేయడం లేదని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరేనని కేటీఆర్ వ్యాఖ్యలపై అయన మండిపడ్డారు. అడ్డగోలుగా దోచుకున్నది మీరని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ బీఆర్ఎస్ సభ్యులకు హితవు పలికారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా సవాసి రమేష్



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 26 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకొడపాక బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా సవాసి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శాయంపేట మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, గోవిందాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్, కొప్పుల గ్రామశాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, మైలారం గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, సీనియర్ నాయకులు గడిపె విజయ్, దైనంపల్లి కరుణ్ బాబు, సావుల్ల కిష్టయ్య, పెద్దకోడేపాక ముఖ్య నాయకులు కోగిల తిరుపతి, కోగిల రవి, అమ్మ అశోక్, పైండ్ల శంకర్,అమ్మ రవి,చిట్టి రమేష్, పైండ్ల రాజయ్య, కుక్కల గణేష్, చింతల శ్రీనివాస్, కోగిల రాజేష్, చెక్క రఘుపతి, చెక్క చేరాలు, ముల్కనూరి చంద్రమొగిలి, మంద రాజు, కుక్కల సదయ్య, ముజిగిరి వేణు, ముజిగిరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### రాగీరు కిష్టయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల పరిధిలోని జై కేసారం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం జిల్లా కమిటీ చేపట్టిన పోరుబాట కార్యక్రమం సందర్భంగా సిపిఎం జై కేసారం నేలపట్ల గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఎల్లంకి ఎక్స్ రోడ్ నుంచి నేలపట్ల రోడ్డును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రాగిరు కిష్టయ్య మాట్లాడుతూ గ్రామాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు.జై కేసారం గ్రామంలో జైకేసారం గ్రామంలో గండి చెరువు వద్ద కల్వర్టు లేక రైతన్ననికి చాలా ఇబ్బందికరంగా మారింది అని అన్నారు.ఎల్లంకి ఎక్స్ రోడ్ నుంచి వెళ్లే నేలపట్ల వరకు బీట్ రోడ్డు ఏర్పాటు చేయాలని గండి చెరువు వద్ద కలవటం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పల్లె మధు కృష్ణ, బోదాసు వెంకటేష్ నాయకులు బుట్టి కృష్ణ, బోదాస్ నరేష్ పల్లె శివకుమార్, సంజీవ, నక్క లక్ష్మయ్య, ఎడ్ల నరసింహ, బొడిగ సైదులు, వనం విజయ్ కుమార్, రుద్ర గాని మధు, పొట్ట సాంబశివుడు, బోదాసు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచింది.ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు నెరవేర్చనందున చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు స్వాములవారి లింగోటం గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. ఈ దరఖాస్తు లను మండల రెవెన్యూ అధికారులకు,ఆర్డిఓ మరియు జిల్లా కలెక్టర్ కి అందించడం జరుగుతుంది. ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది .   ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన ప్రజల నుండి మంచి స్పందన రావడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ,దూడలు బిక్షం బత్తుల జంగయ్య గౌడ్ చినుకుని మల్లేశం శాగ చంద్రశేఖర్ రెడ్డి బాతరాజు సత్యం రాధారపు సత్తయ్య కట్ట కృష్ణ బాత్ రాజు ఇస్తరి  మునగాలరాజశేఖర్ రెడ్డి లగోని పాండు దిండు భాస్కర్ పబ్బు వంశీ బాతరాజు ఇస్తారి గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు 15/16/17కేశెట్టి శ్రీనివాస్ చేగురి లిగస్వామి లగ్గొని పాండు గౌడ్వనం సత్యనారాయణ దేవరకొండ సత్యనారాయణ రాధారపు సత్తయ్య జమాల్పూర్ జహంగీర్ యాట బాలయ్య లోడే బిక్షమయ్య గౌడ్ యాట వెంకటేశం పల్చం నరేష్ గౌడ్ బాతరాజు శివ రాఘవ బాతరాజు కృష్ణ కేశెట్టి సతీష్ బాతరాజు రాజు మైసయ్య బాలగోని పాండు గౌడ్ లడే మహేష్ యాట మహేష్ గడ్డం రాజ్ కుమార్ గంజి కుమార్ కొండ మురళి గౌడ్ దేవరకొండ అంజనా చారి బాతరాజు సాయి అరూరి శివ ఆకుల శివ అరూరి మురళి తేలుకుంట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి. శ్రీనివాస్ గౌడ్.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 26: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామానికి చెందిన లాయర్ జి. శ్రీనివాస్ గౌడ్ నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో ఇచ్చిన పదవికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఆనంద్ కుమార్,జనరల్ సెక్రటరీగా శంకర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ నాగరాజు ఎన్నికైనట్లు తెలిపారు

## బొబ్బిళ్ళ కనకయ్య లక్ష్మమ్మ 35వ వర్ధంతి




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన బొబ్బిళ్ళ కనకయ్య-లక్ష్మమ్మ 35వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు, కుమార్తెలు,మనవళ్లు మనవరాళ్లు చౌటుప్పల పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో 600 మంది అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మా నాన్న, అమ్మ 35వ వర్ధంతి సందర్భంగా అనాధలకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళ కనకయ్య కుమారులు  బొబ్బిళ్ళ శ్రీరాములు, బొబ్బిళ్ళ ధణేష్, బొబ్బిళ్ళ వెంకటేశం,వారి మనవళ్లు బొబ్బిళ్ళ కాళేశ్వర్, బొబ్బిళ్ళ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## చట్ట సభల్లో బీసీల కు రిజర్వేషన్ సంబంధించి

# ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలి.

### బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి26( ప్రజా గొంతుక):గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల సమావేశంలో బిసి రిజర్వేషన్ల కొరకు కేంద్ర ప్రభుత్వము పార్లమెంటులో ఆర్డినెన్స్ తీసుకువచ్చే విధంగా తెలంగాణ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్లమెంటు సభ్యులు ఒత్తిడి తీసుకురావాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. బుధవారం వడ్డేపల్లి మండల పరిధిలోని శాంతినగర్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బిఎస్పీ ముఖ్య కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశల్లో బిసిలకు 42% రిజర్వేషన్ లను కేటాయిస్తూ బిల్లులను ఆమెదించి చేతులు దులుపుకోవడం కాదన్నారు. బీసీలను రిజర్వేషన్ల కొరకు కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేయాలన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ల మాదిరిగా బిసిలకు కూడా ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకురావాలన్నారు. బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు బీసీల చిరకాల వాంఛ అనే సందర్భంగా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లను ప్రకటించి ఘనకార్యం చేసినట్లు కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకురావడానికి లేని అడ్డంకులు బీసీ రిజర్వేషన్లకు ఎందుకు వస్తున్నాయని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పలుమార్లు ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు బీసీల రిజర్వేషన్లపై ప్రధాని మోడీని కలవడం లేదన్నారు. బీసీ సామాజిక వర్గం పై రాష్ట్ర ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదన్నారు. చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలుకూడామాట్లాడకపోవడం విడ్డురంగా ఉందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లు పరిగణిస్తున్నాయని ఆయన అన్నారు. బీసీ సామాజిక వర్గం పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పై రాజకీయ పార్టీలు బీసీలకు చట్టసభల రిజర్వేషన్లపై పోరాటాలు చేసి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చే విధంగాప్రయత్నాలుచేయాలన్నారుకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్. మండల నాయకుడు హనుమంతు, రాముడు, రమేష్, హేమంతు, వెంకట్ రాముడులు తదితరులు పాల్గొన్నారు.




## గద్వాల డిపోకు నూతన డిఎం సునీత.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 26( ప్రజా గొంతుక ):సునీత మేడం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేను ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సిఐ మేడం జోగమ్మ , టి ఐ త్రి కే.ఎస్.శెట్టి బోర్డు సభ్యులు మహిళా ప్రతినిధి రత్నప్రభ , ప్రెసిడెంట్ సురేష్ వీర, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సలహాదారు భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్, ట్రెస్సరుర్ హెచ్.సురేష్, గ్యారేజ్ ప్రెసిడెంట్ వెంకటయ్య, గ్యారేజ్ సెక్రటరీ నాగరాజు, అసిస్టెంట్ ట్రెజరర్ దేవన్న మొదలగువారు పాల్గొనడం జరిగినది.

# సజ్జల రామకృష్ణారెడ్డి ని కలిసిన బొడ్డు ప్రవీణ్



ప్రజా గొంతుక తెలంగాణఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడు, మాజీ ప్రభుత్వ సలహాదారుడు సంజన రామకృష్ణారెడ్డి ని విజయవాడ తాడేపల్లి లోని వైయస్ రెడ్డి నివాసం తెలంగాణ రాష్ట్ర వైఎస్సార్ జగన్ మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ కలవడం జరిగినది. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వైఎస్ జగన్ కోసం తెలంగాణ రాష్ట్రంలో 15 సంవత్సరాలుగా పార్టీ కొరకు చేసిన కార్యక్రమాలు వివరించడం జరిగింది . ఈ సందర్భంగా వారు జగనన్న మీకు సపోర్టు మీకు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పడం జరిగినది. గురువారం రోజున జగన్ మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ ఉందని, డైరెక్ట్ గా వారిని కలిసి తెలంగాణ రాష్ట్రంలోవైఎస్ఆర్ అభిమానుల గురించి, వైఎస్ఆర్ పార్టీ గురించి వివరించడం జరుగుతుందని తెలియజేశారు.

# బొమ్మకూరు డ్యాం నుండి

## తపస్పల్లి డ్యాంకు కు నీళ్లు విడుదల.

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనగుల శ్వేతా వెంకన్న..



## తపస్పల్లి డ్యాం కు నీళ్లు విడుదల

ప్రజా గొంతుక జనగామ నియోజకవర్గంబచ్చన్నపేట , చేర్యాల కొమరవెల్లి ,మండలంలో పలు గ్రామాల చెరువులలో నీళ్ల లేక పంట పొలాలు ఎండుతున్నాయని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి తెలియజేయడంతో వారు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ నియోజకవర్గం ప్రాంతానికి నీళ్లు అందించడానికి బొమ్మకూరు డ్యామ్ కు నీటిని విడుదల చేయాలని గత కొన్ని రోజులుగా నీటిపారుదల శాఖ ఈ ఈ, ఏఈలకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ జనగామ అభివృద్ధి ప్రదాత డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారు మంత్రులతో మాట్లాడి నీటిని తపస్పల్లి డ్యామ్ కు పంపింగ్ , నీళ్లు విడుదల చేయడం జరిగింది అని (పంపింగ్ మొదలైందని) తెలియజేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి,,జంగిటి విద్యానాథ్,అల్వాల ఎల్లయ్య, పెద్దపాటి కరుణకర్ రెడ్డి,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## వైభవంగా ఎల్లమ్మ పట్నాలు

ప్రజా గొంతుక ఎలిగేడు ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామాల్లో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజ నిర్వహించి, అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్న బీజేపీ రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సబితం, ముప్పిరితోట గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు పురేళ్ల శ్రీనివాస్ గౌడ్,సుద్దాల సతీష్ గౌడ్,చీకటి సంతోష్ గౌడ్,పొడేటి చంద్రయ్య గౌడ్,మెట్టు రాజయ్య గౌడ్,నారగొని కుమార్ గౌడ్,పురేళ్ల సాయి కుమార్ గౌడ్,కోదాటి రమణ రావు,గౌడ కులస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు

# త్యాగానికి మరో పేరు

## కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ బిక్షం



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి26) సూర్యాపేట: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, త్యాగానికి మరో పేరు అమరజీవి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం అని సూర్యాపేట జిల్లాకు ఆయన పేరును ప్రభుత్వం పరిశీలించి నామకరణం చేయాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జి, జగదీశ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు. రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా, మూడు పర్యాయాలు సూర్యాపేట శాసనసభ్యునిగా, ప్రజాప్రతినిధిగా, రాజీలేని పోరాట యోధుడిగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి ఆదర్శప్రాయంగా నిలిచిన గొప్ప మహనీయుడని కొనియాడారు. గీతా పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికుల సోదరుల హక్కుల సాధనకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. చదువుకు ప్రాధాన్యత కల్పించి విద్యను ప్రోత్సహించారని జిల్లా ప్రజల్లో చైతన్యం కల్పించారని అన్నారు. చివరి క్షణం వరకు ప్రజల మనిషిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు. భవిష్యత్ తరాలకు ఆదర్శంగాప్రాయంగా నిలిచారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూనిజాం రజాకార్లకు వ్యతిరేకంగా విరోచితమైనటువంటి పందాన్ని ఎంచుకొని పోరాటం చేసిన మహనీయుడని వారి పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. వారు కోరుకున్న సమసమాజ నిర్మాణం జరగాలని గతం, వర్తమానం, అనుగుణంగా మార్గదర్శకులుగా ప్రజల పక్షాన పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, బొమ్మగాని నాగభూషణం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దొరపెల్లి శంకర్, బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, దంతాల రాంబాబు, ఖమ్మం పాటి అంతయ్య, గుగులోతు రాజారాం, సిపిఐ ఎమ్మెల్ జిల్లా కార్యదర్శి మండారెడ్డి డేవిడ్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, సిపిఎం నాయకులు ఎలుగూరి గోవింద్, ఖమ్మం పాటి రాము, నిమ్మల ప్రభాకర్, దేశ గాని హేమలత, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, పార్టీ కార్యకర్తలు ,ప్రజాసంఘాల బాధ్యులు ,అభిమానులు, మేధావులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు

## ప్రత్యేక భవన నిర్మాణం హర్షనీయం

### నిధులు కేటాయించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి ధన్యవాదాలు

### భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శులు బుడిగె పుల్లయ్య, సుంకరి శ్రీనివాస్, ఈదుల శంకరయ్య



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : రాష్ట్రంలోని టిఎస్ఆర్టిసి ఏ డిపోలో లేని విధంగా సూర్యాపేట ఆర్టీసీ డిపో ఆవరణలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల కొరకు చేపట్టిన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శులు బుడిగె పుల్లయ్య, సుంకరి శ్రీనివాస్,ఈదుల శంకరయ్య అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎస్ఆర్టీసీ డిపో ఆవరణలోని ఆ సంఘ భవన నిర్మాణ పనులను మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ సూర్యాపేటలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల కోసం నిధులు కేటాయించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 30 లక్షలు భవన నిర్మాణం కోసం కేటాయించినట్లు తెలిపారు. వివిధ కారణాలతో ఆగిపోయిన భవన నిర్మాణ పనుల గురించి సూర్యాపేట డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సరిపడా నిధులు కేటాయిస్తామని త్వరగా భవన నిర్మాణ పనులను పూర్తి చేసి రిటైర్డ్ ఉద్యోగులకు అందించాలని సూచించినట్లు తెలిపారు. సూర్యాపేట డిపో అభివృద్ధికి తాము అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. అవసరమైతే రిటైర్డ్ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సూర్యాపేట డిపో అధ్యక్షులు ఎండి గౌస్ ఖాన్, నాయకులు బెల్లి నరసయ్య, చలిగంటి పిచ్చయ్య, బెజవాడ సీతారాములు, ఎస్సీ సైదులు, బి.దశరథ, ఎండి పాషా, కె.భిక్షం రెడ్డి, బొడ్డు వీరన్న, ఏఎస్వీ రాజు, ఎండి.ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.





# జల దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్చౌటుప్పల్ మండలంలోని రైతు వేదిక సమావేశం మందిరంలో జల దినోత్సవం ప్రోగ్రాంను గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ జ్యోతి కుమార్ జ్యోతి కుమారి వారి ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. దాన్ని ఇంప్లిమెంటేషన్ ఎస్ ఏ ఆర్ పి సంస్థ భువనగిరి వారిచే ఈ ప్రోగ్రాము కండక్ట్ చేయడం జరిగింది ఇందులో ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అటెండ్ కావడం జరిగింది తను ముఖ్యంగా వాటర్ డే జరుపుకోవడం అనేది కాకుండా మనము గ్రామస్థాయిలో తర్వాత ఒక ప్రత్యేక మనిషి యొక్క బాధ్యత ఆ వాటర్ ని ఎట్లా కన్స్యూమ్ చేయాలి వర్షం వచ్చిన నీటిని ఏ రకంగా దాన్ని భూమిలోకి ఇనుకుడు గుంతల చేయాలని దాన్ని చెబుతూ వచ్చిన వర్షం నీరు వచ్చినటువంటి నీటిని ఒక ముఖ్యంగా ఇంకుడు గుంతల ద్వారా మరియు అక్కడున్నటువంటి ఏదైనా చెట్ల ద్వారా దాని వినియోగించుకోవాలి అట్లా నీటిని పొదుపుగా వాడుకోవాలి మనము నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని చెప్పడం జరిగింది జిల్లా నుంచి వచ్చినటువంటి అధికారులు అందరూ పాల్గొనడం అనేది జరిగింది మరియు రాజారామ్ ఫిషరీస్ ఎడి ఫిషరీస్ అధికారి ఎస్ శోభారాణి బిహెచ్ఎస్ఓ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ గోపాల్ ఎడి అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ నర్సింహారెడ్డి ఎంసీ డిపార్ట్మెంట్ మరియు ఎస్ హరికృష్ణ టెక్నికల్ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ ఎస్ విజయ్ కుమార్ రెడ్డి ఇండస్ట్రీస్ ఇంకా ప్రముఖులు హాజరైనారు మరియు సార్స్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల మరియు ఏ ఆర్ పి సిబ్బంది పాల్గొన్నారు

# వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి




గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 26( ప్రజా గొంతుక):గద్వాల జిల్లా కేంద్రంలోని బుధవారం గవర్నమెంట్ వైద్య కళాశాల లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులను ఉద్దేశించి వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి అని తెలియజేశారు. వైద్య విద్యార్థులు చెడు అలవాట్లకు, డ్రగ్స్ కు బానిస కాకుండా క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలియజేశారు. వైద్య విద్యార్థులు తమ లక్ష్యం సాధించుకునే దిశగా కష్టపడి చదవాలన్నారు. వైద్య విద్యార్థులు ఓర్పు, సహనం అలవర్చుకొని పేషంట్లయెడలప్రేమతోనడుచుకోవాలని, మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. వైద్య విద్యార్థులు సేవా దృక్పథం కల్గి జీవించాలని, కష్టపడి చదివి, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరుతీసుకురావాలనిఆకాక్షించారు.



# తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేదాం

### రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరోశంషాబాద్: ఏప్రిల్ 21, 22 తేదీల్లో శంషాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం శంషాబాద్ మండల కేంద్రంలోని హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మహాసభల్లో భవన నిర్మాణ మేస్త్రీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్మికుల సమస్యలపై డిమాండ్లు,పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ,వలస కార్మికుల దురవస్థపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.గుత్తేదారులు, నిర్మాణ కంపెనీలు వలస కార్మికులను తక్కువ వేతనాలకు పని చేయిస్తూ, సేఫ్టీ లేని పరిస్థితుల్లో పని చేయించటం, ప్రమాదాల సమయంలో ఎలాంటి పరిహారం లేకుండా వదిలివేయడం తీవ్రంగా ఖండించారు.లేబర్ అడ్డాలలో మౌలిక సదుపాయాల కొరత వల్ల మహిళా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బాత్రూం, షెడ్డుల నిర్మాణం, ఐదు రూపాయల భోజన సదుపాయం కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.భారీ ర్యాలీ, బహిరంగ సభ ఏప్రిల్ 21న మధ్యాహ్నం 12 గంటలకు శంషాబాద్‌లో భారీ ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య, నరసింహారెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్రగిరి,జిల్లా నాయకుడు అన్యపు ప్రభు,ఈ మహాసభలు భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం పోరాడే ఒక కీలక వేదికగా నిలుస్తాయని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలి

### రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు.బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు, ఇటుక బట్టీల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి డివిజన్ లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి , మైనింగ్ శాఖ ఉప సంచాలకులు, లేబర్ అధికారి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి అత్యంత పవిత్రమైన ఆలయం

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్



మన సాక్షి గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరోస్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో నూతనంగా పున ప్రారంభించిన మహిమాన్విత్వం గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కేరళ శబరిమల ప్రధాన తాంత్రి కంఠారు రాజీవారు ఆశీస్సులు పొందిన అంజన్న భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. బుధవారం అంగరంగ వైభవంగా నందిగామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి యాదవా చారి, ఈట గణేష్, జిల్లెల్ల వెంకట్రెడ్డి, శ్రవణ్ పట్వారి, బాతుక లక్ష్మయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యే అంజన్న వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం శబరిమల ప్రధాన తాంత్రి కంఠారు రాజీవారు ఆశీస్సులను మాజీ ఎమ్మెల్యే అంజన్న అందుకున్నారు. అయ్యప్ప భక్త సమాజం ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ ఆలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్ది నేడు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అంజన్న పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులకు ఇది ఒక వరమని ఆయన తెలిపారు..




# పేదల భూముల కబ్జాకోరు రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:26

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, రోడ్లను మరియు 350 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం భూ కబ్జా కోరని తక్షణమే రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై కేసులు నమోదు నమోదు చేసి పేదల ఇండ్ల స్థలాలకు వారి భూములు వారికి అప్పగించాలని సి పి ఎం జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ డిమాండ్ చేశారు వారు మాట్లాడుతూ భూ కబ్జా కోరును అరెస్టు చేయకుండా ఇళ్ల స్థలాల హక్కుదారులను అరెస్టు చేయడం సిగ్గుచేటని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మరికొందరు నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సి పి ఎం మండల కమిటి తీవ్రంగా ఖండించింది. బుధవారం నిడమనూరు లో ఒక ప్రకటన విడుదల చేశారుఈసందర్బంగా వారు మాట్లాడుతూ రామోజీ ఫిలింసిటీ వద్ద నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 700 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున 2007 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు కానీ ఆ భూమి మీదకు ప్రజలు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోకుండా రామోజీ సంస్థ దారిని ఆక్రమించి, చుట్టూ గోడ నిర్మించిందన్నారు.సెక్యూరిటీని పెట్టి అడ్డుకుంటున్నదని స్థలాలలోకి వెళ్ళిన 75 మంది పేదలపై గతంలో అక్రమ కేసులు పెట్టి సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిప్పిందన్నారు రంగారెడ్డి జిల్లా అధికార యంత్రాంగం భూ కబ్జాదారుడైన రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి అండగా నిలబడుతూ పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు ఈ నేపథ్యంలో హక్కుదారులైన పేదలు వారికి ప్రభుత్వం ఇచ్చిన స్థలాల వద్దకు తీసుకెళ్లడంతో పోలీసులు నాయకులపై, పేదలపై కర్కశంగా ప్రవర్తించి అరెస్టులు చేసిందన్నారు మహిళలని చూడకుండా పోలీసులు దౌర్జన్యం చేశారని చెప్పారు ఈ నిర్బంధకాండము %ఎజూఎ% తీవ్రంగా ఖండిస్తుందన్నారు అరెస్టు చేసిన నాయకులందరిని తక్షణమే భే షరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వ భూమిని ఆక్రమించిన రామోజీ సంస్థపై కేసులు నమోదు చేయాలని, పేద ప్రజలకు తమ ఇంటి స్థలాలను అప్పగించి, అక్కడే నివాసం ఉండే విధంగా ఇండ్లు నిర్మించుకోవడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో సి పి ఎం మండల నాయకులు కోమాండ్ల గుర్వయ్య, మల్లికంటి చంద్రశేఖర్, తోటపల్లి బాలనారాయణ,లాలు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్ , పార్శి) చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హనీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు, వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పొరేషన్ /ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువత ఆన్ లైన్ పోర్టల్ %ట్ట్రజూం://స్ట్రశీఎఎంఅవఒ.ఎస్ట్రస్త్ర.స్ట్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ దిశగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎండల తీవ్రత దృష్ట్యా చేసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రణాళికపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, రాష్ట్రం లోనే అత్యధికంగా ఉష్ణోగ్రతల నమోదు జిల్లాలలో పెద్దపల్లి మూడవ స్థానంలో ఉందని , ప్రజలు వడ గాల్పుల బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎండ తీవ్రత వల్ల శరీరంలో నేటి శాతం తక్కువైతే ప్రజలకు వడ దెబ్బ తగిలే అవకాశం అధికంగా ఉంటుందని, జిల్లాలో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. నీరు నిల్వ ఉండకుండా గుంతలు పూడ్చి వేత కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఇంటిలో పాత కూలర్లు టైర్ల లో నీటి నిల్వలను తీసి వేయాలని అన్నారు. గ్రామాలలో రెగ్యులర్ ఫాగ్గింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షం

### సిపిఐ చౌటుప్పల మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్స్వాతంత్ర సమరయోధులు నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగేడుపల్లి రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పర్యాయాలు ఎంపీగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరించారని తెలిపారు. అదేవిధంగా దున్నేవానికి భూమి కావాలని ,గీసేవానికే చెట్టు కావాలని ,పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు. ముఖ్యంగా రాచకొండ గుట్టల్లో ఏర్పాటు చేయదలచిన ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి రద్దు చేయించిన ఘనత ధర్మ బిక్షం దే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, గీత పని వాళ్ళ సంఘం నాయకులు నీళ్ల బిక్షపతి, టంగుటూరి రాములు, పిల్లి శంకర్, రండి నరసింహ, బత్తుల సుధాకర్ ,దాసరి అంజయ్య. తదితరులు పాల్గొన్నారు .

# డీసీపీని కలిసిన డాక్టర్ చినుకని శివప్రసాద్




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ అక్షాంశ్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఆయనను తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సహస్ర ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎండ త్రీవ్రత దృష్ట్యా డీసీపీకి సన్ స్ట్రోక్ మెడిసిన్ అందజేస్తూ.. ఫౌండేషన్ చేసిన కార్యక్రమల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు పాల్గొన్నారు.

# మార్చి 28న ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకై ఎంపిక...




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంమార్చి 28న ఆర్మీ రిక్రూట్మెంట్ లో రాత పరీక్షకు మరియు ఫిజికల్ టెస్టుకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఫిజికల్ %డ% మెడికల్ టెస్ట్ నిర్వహించ పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత వరకు ఉద్దేశంలో పెట్టుకొని ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ అభ్యర్థులకు ఉచిత దేహదారుఢ్య, మెడికల్, వ్రాత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత రాత పరీక్షకు సంబంధించిన మరియు శరీర దారుఢ్యము కి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మార్చి 28న అర్హత కలిగిన అభ్యర్థులకు ఉచితంగా ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించాలని, దీనికి 17 1/2 నుంచి 21 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని,ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా స్టేడియం కి వచ్చి పరీక్షలో పాల్గొనవచ్చును కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సూర్యాపేట జిల్లాకు కామ్రేడ్ ధర్మబిక్షం పేరు పెట్టాలి



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి26) సూర్యాపేట: సూర్యాపేట జిల్లాకు కామ్రేడ్ ధర్మబిక్షం పేరు పెట్టాలని జిల్లా గౌడ జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు.బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ.. కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గా, రెండు పర్యాయాలు ఎంపీ గా ఈ రాష్ట్రానికి ,దేశానికి కామ్రేడ్ ధర్మ బిక్షం గౌడ్ ఎనలేని సేవలందించాడని,పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశాడని జర్నలిస్ట్ లు అన్నారు..1996 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 480 మంది ఫ్లోరైడ్ బాధితులు ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేసిన కూడా 70000 ఓట్ల మెజార్టీ తో గెలుపొందిన ఘనత ధర్మబిక్షం దే నని జర్నలిస్టులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకంగా పనిచేసి నిజాం నిరంకుశ పాలన నుంచి ఈ రాష్ట్రానికి విముక్తి కలిగించడంలో ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. .ప్రాజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి ధర్మబిక్షం అని, కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం గీత పనివారల సంఘం ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం పోరాటం చేయడమే కాకుండా, పలు కార్మిక సంఘాలు నెలకొల్పి కార్మికుల పక్షపాతిగా పేరిందారని అన్నారు. బొమ్మ గాని ధర్మ బిక్షం చేసిన సేవలకు గుర్తుగా సూర్యాపేట జిల్లాకు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం పేరు పెట్టాలని గౌడ జర్నలిస్టుల పక్షాన ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఐత బోయిన రాంబాబు గౌడ్,రాపర్తి మహేష్ గౌడ్ ,గుణగంటి సురేష్ గౌడ్, సిగ సురేష్ గౌడ్ ,లింగాల సాయి గౌడ్,తండు నాగేందర్ గౌడ్, బూరా శ్రీనివాస్ గౌడ్,పులుసు నాగరాజు గౌడ్,గుడిపూరి రామకృష్ణ , ఉయ్యాల నర్సయ్య గౌడ్, ఎరుకల సైదులు గౌడ్, తందారపల్లి శ్రీనివాస్ గౌడ్, పుట్ట రాంబాబు గౌడ్,రాగిరి మల్లేష్ గౌడ్, జలగం మధు, తండు వెంకన్న గౌడ్,దోస పాటి అజయ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇస్తారు విందు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):నయీమ్ నగర్ నూర్ మస్జీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న 53 డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ సోద కిరణ్,మత పెద్దలు,ఎం డీ యూసుఫ్ బాబా భాయ్ మూర్తుజా ఎం డీ రహీమ్ పాషా,ఎం డీ అజీజ్ఎం డీ జావీద్ ఎం డీ ముజహిద్ అలవాలా ఏలేష్ తదిరులు పాల్గొన్నారు.

# గణితం పరీక్షకు 99.89% మంది విద్యార్థులు హాజరు...

జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజిల్లాలో నేడు జరిగిన గణిత పరీక్షకు 99.89% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గణితం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 7 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 2 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఆంగ్ల పరీక్షకు 7393 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7385 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.98% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడపాలి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడిపి ప్రయాణీకులను క్షేమంగా గమ్య స్థానానికి చేర్చాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.నలభై సంవత్సరాల నుండి లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లకు మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అండగా నిలిచారని, డ్రైవర్లంటే ఆయనకు ఎనలేని ప్రేమ అని అన్నారు.బస్టాండ్ దగ్గర డ్రైవర్లకు అడ్డా ఏర్పాటు చేయడానికి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి సహకారం అందించారని, కాబట్టి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా డ్రైవర్లు క్రమశిక్షణ పాటించాలని అన్నారు.మోటార్ వెహికిల్ ఓనర్లు ఎన్నో కష్టాలు పడి వాహనాలు కొనుగోలు చేసి నడిపిస్తున్నారని, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి ఎటువంటి సమస్యలు వచ్చినా తమ సహకారం ఉంటుందన్నారు.పోలీస్ శాఖ వారి నియమనిబంధనలు పాటించాలని అన్నారు. క్యాబ్ డ్రైవర్లు అందరూ ఐఎన్ టియుసి సభ్యత్వం తీసుకోవాలని, ఆటో డ్రైవర్లు కూడ ఐఎన్ టియుసి సభ్యత్వం తీసుకునే విధంగా పనిచేయాలని అన్నారు.కొత్త బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేయడానికి డిపో మేనేజర్ తో మాట్లాడినట్లు చెప్పారు.అంతకుముందు లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని ఘనంగా సన్మానించారు.సూర్యాపేట పట్టణంలోని వైట్ హౌస్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త బస్టాండ్ అడ్డాకు పునర్జన్మ ఇచ్చింది రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని చెప్పారు.ఐదు లక్షల విలువ చేసే రోడ్డు వేయమని చెబితే గత ప్రభుత్వంలో నిధులు లేవని అన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వెంటనే ఐదు లక్షలు మంజూరు చేయగా బాక్స్ కాలువ నిర్మాణం వెంటనే జరిగిందని, మన ప్రజా ప్రభుత్వంలో పనులు వెంటనే జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు జావేద్ బేగ్, మాజీ కౌన్సిలర్లు వేములకొండ పద్మ, గుణగంటి వంశీ, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, ఆలేటి మాణిక్యం, పందిరి మల్లేష్ , డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాళ్ల ప్రవీణ్, మాజీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, కోశాధికారి షారుఖ్, జిల్లా ఐఎన్ టియుసి అధ్యక్షులు కాసాని పాపన్న, ప్రధాన కార్యదర్శి కప్పల ఉపేందర్, గౌస్ పాషా, డిజే కరుణాకర్, సైదులు,చంద్రశేఖర్, వెంకన్న, ఫణి, సన్నీ, బాబ్జి బాయ్, మహేష్, సైదులు, వెంకన్న, బాలు, నాగరాజు, మధు,ఎల్లయ్య, నాగేందర్, సాయి, శివ, వెంకట్,వెంకన్న ఓనర్స్,డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ట్రాన్స్ ఫారములు ఏర్పాటు




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం మాటూరు, వంగవీడు గ్రామాలలో 25 కెవి కెపాసిటీ కలిగిన నూతన విద్యుత్ ట్రాన్స్ ఫారంలను మధిర సబ్ డివిజన్ ఏడీఈ ఎం. అనురాధ గారి చేతుల మీదగా ప్రారంభించారు. రానున్న వేసవిలో గ్రామాలలో లోవోల్టేజ్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నూతన విద్యుత్ ట్రాన్స్ఫారములను ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు మధిర రూరల్ సెక్షన్ ఏఈ ఎస్. మైథిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ ఏఎల్ఎం లు బాబు సాహెబ్ నాగరాజు జ్వాలా కృష్ణ లతోపాటు రెండు గ్రామాల ప్రజలు పాల్గొని నూతన విద్యుత్ ట్రాన్స్ఫారముల ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు.

## మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించిన...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను, ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను, వసతి గృహం, అక్కడ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.మందని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షిస్తూ, జాతీయ రహదారి 163 జీ క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోరు బావులు, చెట్లు, ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ పరిధిలో భూ శుద్ధీకరణ సమయంలో జరిగిన తప్పుల సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల డార్మెంటరీ, భోజనశాల, వంటగది పరిశీలించారు, పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ గిరి, ముత్తారం ఎంపీడీవో సురేష్, ఎంపీఓ గోవర్ధన్, కాల్వ శ్రీరాంపూర్ తహ సిల్దార్ జగదీశ్వర్ రావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి...







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంయాసంగి మార్కెటింగ్ సీజన్ జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేత

ప్రతి కార్మికుడూ గుర్తింపు కార్డు తీసుకోవాలి

ప్రజాగొంతుక,చౌడాపూర్: బుధవారం రోజున చౌడాపూర్ మండల కేంద్రంలో చౌడాపూర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేసిన మండల తహసీల్దార్ ప్రభులు,ఎంపీడీవో సోమలింగం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఏదైనా ఆపద సంభవిస్తే కార్మికశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందుతుందని,దీనికోసం ప్రతి ఒక్కరూ కార్మిక గుర్తింపు కార్డును పొందాలని అన్నారు.పారిశుద్ధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషించడమే కాకుండా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ సేవలందించిన పారిశుద్ధ్య కార్మికుల సేవలకు గుర్తింపు తప్పకుండా లభిస్తుంది.ప్రతి ఒక్కరూ కార్మిక గుర్తింపు కార్డును తీసుకోవాలని,ఈ కార్డును కలిగి ఉంటే అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజిరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమనిర్మాణాలను పట్టించుకోరా...?



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్, నిజాంపేట్, బాచుపల్లి ప్రాంతాల్లో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులకు మించి అక్రమ కట్టడాలు జరుగుతున్నా పట్టించుకునే వారే లేరా అని నిజాంపేట్ ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మల్యాల ప్రశ్నించారు.. ప్రధానంగా ప్రగతి నగర్ వార్డు పరిధిలోని గ్రీన్ బావార్చి వెనుకాల ప్రభుత్వ విభాగంలో పనిచేస్తున్న ఓ ప్రభుత్వ ఉద్యోగి తెలంగాణ మున్సిపల్ చట్టం నిబంధనలను తుంగల్లో తొక్కి, స్టిల్ o2 అనుమతులు తీస్కొని స్టిల్ o5 నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలాంటి అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 25న ఆమె నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు పిర్యాదు చేశారు.. పిర్యాదు చేసి కనీసం మూడు రోజులు గడుస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలకు ముందుకు రాకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. కావున ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి అనుమతులకు మించి పుట్టగొడుగులా పుట్టాకొస్తున్న అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆమె డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన పార్టీ సీనియర్ నాయకులను, అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శించి, బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చేరుకున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం యాదగిరి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.జంగారెడ్డి, ఎర్ర నరేష్ యాదవ్, అంజయ్యలను పరామర్శించారుడి. డి నాగవరం గ్రామానికి వెళ్లి, అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంగారెడ్డి ని కలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని తెలిపారు.తదుపరి పీపల్ పహాడ్ గ్రామానికి వెళ్లిన ప్రభాకర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంట్లో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ యువ నాయకుడు ఎర్ర నరేష్ యాదవ్ ని పరామర్శించారు. అతనికి ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ,తమ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న అంజయ్య ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.గ్రామ ఈ పర్యటనలో భాగంగా గ్రామ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతంపై, భవిష్యత్తు కార్యాచరణపై వారితో చర్చించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పార్టీ కార్యాచరణలో ఎవరికైనా ఎటువంటి సహాయం అవసరమైనా వెంటనే అందించడానికి సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ చౌటుప్పల మాజీ జడ్పిటిసి సభ్యులు పెద్దిటి బుచ్చి రెడ్డి మాజీ రైతుబంధు సమితి కన్వీనర్ కొత్త పర్వతాలు కోయ్యలగూడెం మాజీ సర్పంచ్ కృష్ణ డి.నాగారం మాజీ సర్పంచ్ శ్రీ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి పీపల్ పహాడ్ మాజీ సర్పంచ్ యాదగిరి బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మహేశ్వర్ రెడ్డి చిన్నం బాలరాజు మండల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పరిగి మాజీ ఎమ్మెల్యే

ప్రజాగొంతుక,చౌడాపూర్: బుధవారం రోజున మండల పరిధిలోని మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ పాండురంగయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధైర్య పడొద్దు అండగా ఉంటానని,ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచుకోవాలని అన్నారు.త్వరగా కోలుకొని ప్రజాసేవలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కొండగట్టు అంజన్న ఆలయ హుండీ లెక్కింపు

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీ లెక్కింపు బుధవారం రోజు ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. స్వామి వారిఆదాయం 55 రోజులకు గాను కోటి తొమ్మిది లక్షల పదమూడు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయల నగదు సమకూరినట్లు ఆలయ ఈ.ఓ శ్రీకాంత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధికారులు,పూజారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఐచ్ఛన్నపేట మండల కేంద్రం లోని పశువుల రహదారి పాట వేలం వేయగా 5 లక్షల 18 వేల రూపాయలకు దక్కించుకున్న మంచాల వినయ్.....





## గ్రామీణ విద్యార్థి నవోదయకు ఎంపిక...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో వశిష్ఠ ఇం. మీ. స్కూల్ కి చెందిన విద్యార్థి ఈ సంవత్సరం నవోదయ సీటుకి ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు, సిరిశెటి వసికర్ చొప్పదండి నవోదయలో సీటు సాధించాడని. గత "9" సంవత్సరాలలో 2016-17 నందు 1, 2018-19 నందు 1 సీటు, 2020-21 నందు ఏకంగా 5 సీట్లు, 2023-24 - 1 సీటు, 2024-25 నందు 1 సీటు సాధించి గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు, వారి నైపుణ్యాలకు నిదర్శనంగా నిలుస్తుందని వశిష్ఠ ఇం.మీ. స్కూల్ ప్రతి సంవత్సరం కూడా ఇలాగే సీటు సాధించడానికి గట్టి ప్రయత్నం చేస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ - మ్యాదగోని కిషన్ గౌడ్, తెలిపారు, నవోదయ సాధించిన విద్యార్థి సిరిశెటి వసికర్ ను, అధ్యాపక బృందం అభినందించారు.





## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఐక్య కార్యచరణ కమిటీ బృందం

శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 26 (ప్రజాగొంతుక): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు,తాము చేస్తున్న పోరాటానికి తమ మద్దతు తెలియజేసి భూములను రక్షించేందుకు సహకారం అందించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కా: జాన్ వెస్లీని విద్యార్థులు కోరారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ యూనివర్సిటీ చెందిన కంచె భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం మరియు వృక్షజాలం నశించి, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఇప్పటికీ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి చెందినవిగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయించలేదని వారికి చెందిన భూములను వారికే అప్పజెప్పాలని కోరారు. నాడు చంద్రబాబు ప్రభుత్వం భారత్ స్పోర్ట్స్ సంస్థకు కేటాయించిన ఈ 400 ఎకరాలు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని కానీ నేడు అదే కాంగ్రెస్ మళ్ళీ విక్రయించాలని చూస్తోందని అన్నారు. యూనివర్సిటీలో విక్రయాలు చేయడం లేదని అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు ప్రకటన చేసిన అక్కడ విక్రయించాలనుకుంటున్న భూములకు కనెక్ట్ చేస్తూ టెండర్లు పిలిచి రోడ్డు నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. తక్షణమే నిర్మాణాలు నిలుపుదల చేయాలని అన్నారు. విద్యార్థులు పోరాటానికి తమ మద్దతు ఉంటుందని అఖిల భారత స్థాయిలో తమ పార్టీ ఎం.పి.లతో కేంద్ర మంత్రులు దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్తామని తెలిపారు.విద్యార్థులు వెనక్కి తిరిగి చూడకుండా తమ పోరాటాన్ని భవిష్యత్ తరాలకు ఈ భూములు దక్కేందుకు పోరాటాని కొనసాగించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ ఆందోళనను దేశంలోని అన్ని యూనివర్సిటీలకు విస్తరిస్తామని అన్నారు.



## రాజేష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అసోసియేషన్ సభ్యులు...

ప్రజా గొంతుక ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసౌత్ ఇండియా ఫోటో %డ% వీడియోగ్రఫీ ఫెడరేషన్ %ళ% సీపీఫ్%ర% ప్రతినిధిగా నియామకమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు, పూజ డిజి ప్రెస్ అధినేత పోతిపెద్ది రాజేష్ రెడ్డి కి పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో హార్దిక శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన పెద్దపల్లి జిల్లా ఫోటో %డ% వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, శుభాకాంక్షలు తెలిపారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 26 (ప్రజాగొంతుక): రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటలో సీనియర్ నాయకులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినందించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు